## ప్రశ్న:

# "ప్రారంభమైనప్పుడు సంఘము ఏ విధంగా ఉంది?"

## జవాబు:

జీవితంలోని ప్రతి విషయంలోను, మనకొక పరిమాణం, ఒక ఆదర్శం కావాలి. ఉదాహరణకు, సమయాన్ని చెప్పేటప్పుడు, ఒకడు తన గడియారం యొక్క చరిత్ర మీద ఆధారపడడు. "ఈ గడియారం స్కాట్‌లాండ్‌కు చెందిన మా తాతది," అది మంచిగా సమయాన్ని సూచిస్తుందనే గ్యారంటీ ఏమీలేదు. అలాగే, స్కాట్‌లాండ్‌వాడైన మా తాత ఈ సంఘ సభ్యుడు అన్నంత మాత్రాన, ఆ సంఘం క్రొత్త నిబంధన సంఘమని అర్థం కాదు. సమయాన్ని ఏర్పాటు చేయడంలో, ఆధారపడదగిన ఒకే ప్రమాణం ఉంది – అది దేవుని సూర్యుడు. యూ. ఎస్‌లో, ఆర్లింగ్‌టన్, వర్జీనీయాలో, నేవల్ అబ్‌సర్‌వేటరీనుండి పరిశీలింపబడిన సూర్యుని దైనిక టయిమ్ సిగ్నల్స్ పడుతూ ఉంటాయి; ఆ సిగ్నల్స్‌తో గడియారాలన్నీ సరిచేయబడగలవు.

ఒక పౌను పాకెట్ బియ్యం పదహారు ఔన్సులు ఉండాలని కొనే ప్రతివాడికి తెలుసు. లేదా ఒక గజం గుడ్డ అంటే ముప్ఫైయారు అంగుళాలుండాలని తెలుసు. అలాగున, కొలతలు, తూనికలు పోల్చే ప్రమాణాలు మనకున్నాయి. ఉదాహరణకు, వాషింగ్‌టన్ D.C. యొక్క బీరో ఆఫ్ స్టాండెర్డ్స్‌కు నేషనల్ ప్రోటోటైప్ మీటరు 3.28 అడుగుల పొడవునను, మరియు నేషనల్ ప్రోటో టైప్ కిలోగ్రాము, 2, 204 పౌనుల బరువులోను ఉన్నాయి. ఈ మోడల్స్ ఫ్రెంచ్ ప్రభుత్వం U.S. కు బహుమతులుగా యిచ్చింది. ఇవి 90 శాతం ప్లాటినమ్‌తోను 10 శాతం ఇరిడియమ్‌తోను చేయబడ్డాయి. ఎందుకంటే, ఈ లోహాలు సంకోచ, వ్యాకోచాలు జరిగేవి కావు. ఈ మోడల్స్‌కు భిన్నంగా ఉన్న ఏ కొలత లేక తూనికయైనా తప్పే.

అలాగే, మారని, మార్చబడని ప్రామాణిక ఆదర్శం మతానికి ఉండాలి! చర్చ్ (సంఘం) మోడల్ యొక్క అతి ఉత్కృష్టమైన ప్రాముఖ్యతను దేవుడు గుర్తించాడు, నేడు సహితం సంఘం కన్పించేలా ఆయన చేశాడు, దాన్ని బట్టి తక్కిన సంఘాలు దానిలా మార్చుకొనడానికిని, తమ్మును కొలుచుకొనడానికిని దాన్ని పరిమాణంగా ఆయన నిలిపాడు. దేవుని సంఘము యొక్క ఆ ప్రామాణిక మాదిరి వాషింగ్‌టన్‌లోని బీరోచే తాళం వేయబడలేదు. అవినాశకరమైన బైబిలులో దేవుడు యిచ్చిన మాదిరి ఉంది. ఆకాశములును భూమియు గతించి పోయినా, ఆ నమూనా యొక్క పటం అలాగే నిలిచియుంటుంది. మానవ

పారంపర్యాలు రావచ్చు, పోవచ్చు, గాని దేవుని సంఘము అలాగే నిలిచియుంటుంది. ప్లాటినమ్, ఇరిడియం మొదలైతే, అత్యంత శ్రద్ధతో కనిపెట్టితే, కొంచెంగా మార్పు కన్పించవచ్చునేమోగాని, వేసవి చలి కాలాలను బట్టిగాని, తరాలు గతించినందునగాని, దేశాలు పడిపోయినాగాని బైబిలు మాత్రం ప్రభావితం చెందదు. మానవ ప్రమాణం పరిపూర్ణం కానేరదని అంగీకరించవచ్చు, కాని దేవుని నమూనా "స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియమము" అని ఆయన ప్రకటించాడు (యాకోబు 1:25).

మనుష్యులందరు తమ్మును తాము పోల్చుకొనదానికిగాను ఒక ఆదర్శపు మనిషిని ఎవడైనా కనుగొనగోరినట్లయితే, ఆయనను కనుగొనడానికి "మత్తయి, మార్కు, లూకా, యోహాను అనే నాల్గు సువార్త రచనల యొద్దకు వెళ్లుము" అని తీవ్రమైన పరిశోధన బదులిస్తుంది. మాదిరి సంఘాన్ని ఎవడైనా కనుగొనగోరితే, మనుష్యుడు తన మురికి చేతులను పెట్టి దాన్ని పాడుచేయకముందు, ఆరంభంలో ఉన్న సంఘాన్ని అతడు చూడగలగాలి. అపొస్తలుల కార్యగ్రంథంతో ఆరంభించి, యింతకు ఆదిలోనున్న సంఘాన్ని క్రొత్త నిబంధనలో కనుగొనగలడు.

## సంఘంలో చేర్చుకొనడానికి దేవుని నమూనా

దేవుని సంఘంలో చేర్చుకొనడానికి ఉన్న చట్టమేమి? యేసు క్రీస్తు మేఘారూఢుడై తండ్రియొద్దకు ఎక్కకముందు, వారు యెరూషలేమునకు వెళ్లి పరిశుద్ధాత్మ బాప్తిస్మం కొరకు వేచియుండుడని ఆయన తన అపొస్తలులకు ఆజ్ఞాపించారు. దేవుని ఆత్మ వచ్చినప్పుడు, వారు ఏకమనస్కులై ఒక్క చోట కూడియుండిరి. ఏమి మాట్లాడాలి అనే విషయంలో వారు ఆందోళన లేకయే ఉండిరి. వారు ఏమి ప్రకటించాలి అనే చింతకూడా వారికి లేదు, ఎందుకంటే–దేవుని ఆత్మయే వారి నాలుకలమీద మాటలు పెట్టనైయున్నాడు. నేడు ఉన్న సువార్తికులందరికంటే, వారు భిన్నమైన వారుగా ఉన్నారు – వారి మాటలలో వారు ఏ దోషము చేయనివారుగా ఉన్నారు. దేవుని ఆత్మ ఏ దోషము చేయరు గనుక వారి ఉపదేశం దోషరహితమైనదై యుంటుంది. రెండువేల సంవత్సరాలకు ముందున్న ఈ నమూనాను అందుకే నేడు మనం చదువవలసి వస్తుంది. ప్రకటించిన వారు ప్రతి మాటలోను ఆత్మచేత నడిపింపబడినప్పుడు, ఏమి బోధింపబడాలని దేవుడు కోరుకున్నాడో, అది నిశ్చయంగా ప్రకటింపబడింది. సంఘ ప్రవేశానికి ఏమి అవసరమని దైవ ప్రేరేపితులైన ఆ సువార్తికులు తెలిపారు?

### యేసు క్రీస్తును గూర్చిన ప్రకటన

మొదటిగా, దైవప్రేరేపితులైన ఈ సువార్తికులు ప్రకటించారనే విషయం గమనించు. వారు పసిపిల్లలతో గాని, విచక్షణా జ్ఞానంతో వివేచింపక ప్రవర్తించే ఎవనితోను వారు మాటలాడలేదు. వారి నోటి మాటలచేత బాధ్యతగల ప్రజలను ప్రభావితం చేయాలని వారు కోరుకున్నారు. తాము రక్షింపబడదానికిగాను ఆత్మయొక్క ఏ కుమ్మరింపును తమమీదికి రావాలని శ్రోతలు కోరుకోలేదు. ఒకవేళ అదే నిజమైయుంటే, ప్రకటించేవారు

అవసరముండేవారు కారు; అనవసరమైన విషయాలలో దేవుడు సమయాన్ని వ్యర్థం చేసేవాడు కాదు. ప్రకటించబడడం నాడు, నేడు కూడా అవసరమే. సువార్త సందేశాన్ని ప్రకటించడం మీద మనుష్యులను రక్షించే దేవుని సంకల్పము ఆధారపడియుంది (1 కొరింథీ. 1:21; రోమా 10:13, 14), వాక్యం ప్రకటింపబడకుండ ప్రజలు రక్షింపబడలేని కారణాన, అదే పనిని తన అపొస్తలులు జరిగించగలిగేలా ప్రభువైన క్రీస్తు వారిని తర్ఫీదు చేశాడు.

వారు ఏమి ప్రకటించారు? పెంతెకొస్తు దినాన పేతురు చేసిన తొలి సువార్త ప్రసంగాన్ని అపొ. 2లో మనం చదువుతాం:

> ఇశ్రాయేలువారలారా, యీ మాటలు వినుడి. దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను సూచక క్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తనవలన మెప్పుపొందిన వానిగా మీకు కనబరచెను; ఇది మీరే యెరుగుదురు. దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యీయనను మీరు దుష్టులచేత సిలువ వేయించి చంపితిరి. మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక దేవుడు మరణ వేదనలు తొలగించి ఆయనను లేపెను.
>
> … క్రీస్తు పాతాళములో విడువ బడలేదనియు, ఆయన శరీరము కుళ్లిపోలేదనియు దావీదు ముందుగా తెలిసికొని ఆయన పునరుత్థానమును గూర్చి చెప్పెను. ఈ యేసును దేవుడు లేపెను; దీనికి మేమందరము సాక్షులము…(గనుక) మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను (22-36 వచనాలు).

దేవుని ఆత్మచేత ప్రేరేపింపబడిన ఆ సువార్తికుడు ఈ ధైర్యముగల మహిమాయుక్తమైన వాస్తవాలను పలికినప్పుడు, వింటున్న జనసమూహంలోని సభ్యులు "ఈ మాటలు విని హృదయములో నొచ్చుకొని" (పొడువబడి) "-సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా" (37వ.). అలాటి తీక్షణమైన, హృదయ పరిశోధనతో కూడిన ప్రశ్నకు సువార్తికుడు ఏమని బదులిచ్చాడు?

### సువార్తకు విధేయత

ప్రభువైన యేసు మృతులలోనుండి లేపబడ్డాడని దేవుని సువార్తికులు ప్రకటించడం మాత్రమేగాక, తాము ఏమి చేయాలో దానిని గూర్చి వారు ప్రజలకు తెలిపారు. యేసు ప్రతివానికొరకు మృతినొందినట్లు ఆ సువార్తికులు నమ్మారు, కాని అదే సరిపోతుందని వారు ఆలోచింపలేదు; ఆయన బలిని గూర్చి స్త్రీలును పురుషులును ఎరుగవలసియుందని వారు తలంచారు. అందువలన, సిలువ యొక్క సందేశాన్ని వారు ప్రకటించారు. ప్రతివాడును రక్షింపబడతాడని అపొస్తలులు నమ్మలేదనుకో. ఈ విశ్వానికి దేవుడైనవాని యెదుట నరులు పాపం చేసి నశించిపోయియున్నట్టే వారు జనులకు తెలిపారు.

తాము పాపంలో ఉన్నట్టు జనులు నమ్మారు, ఆ పాపంనుండి విముక్తి పొందడానికి మార్గమేదో వినగోరారు. దేవుడులేని, నిరీక్షణలేని స్థితిలో చనిపోవడానికి వారు సిద్ధపడలేదు. ఆ సువార్తికులు ఏమి చెప్పారు? అని మరల మనం అడుగుదాం. "రక్షింపబడి నీ యిష్టం వచ్చిన సంఘంలో చేరు" అని వారన్నారా? నేడు, చాలామంది బోధకులు అలాగే

చెప్పుతున్నారు; కాని మాదిరి ప్రసంగంలో, దేవుని సువార్తికులు అలా చెప్పారా? "కేవలం నమ్మితే మీరు రక్షింపబడతారు" అని వారాన్నారా? లేదు! పేతురు యిలా అన్నాడు, "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (38వ.). దేవుని అనుమతితో ఈ రికార్డు మార్చబడలేదు. ఇది బైబిలంతటితో పూర్ణంగా ఏకీభవిస్తోంది. రక్షింపబడడానికి ఒకడు చేయవలసిందంతా విశ్వసించడమేయని నేను చెప్పినట్టయితే, దేవుని నమూనాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానన్న మాటే. ఒకడు విశ్వసించడం అవసరమే; విశ్వాసం లేకుండ దేవునికి యిష్టుడైయుండడం అసాధ్యం– గనుక అయినా దయ్యములును నమ్ముతున్నాయి! వేలకొలదిమంది నమ్ముతున్నారు కాని వారు రక్షింపబడలేదు. తన పాపముల విషయాలలో మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మం పొందునంతగా ఒకడు విశ్వసించాలి. అపొ. 2:38లోని పలుకులతో బైబిలంతా ఏకీభవిస్తుంది. ఎందుకంటే, దేవుని ఆ ఆత్మయే ప్రతి ప్రతిపాదనను వ్రాయించాడు.

పైగా, పాపి ప్రభువైన యేసునందు విశ్వాసముంచి, తన పాపముల విషయమై మారుమనస్సుపొంది, బాప్తిస్మం పొందితే, అప్పుడు ఆ పాపి రక్షింపబడినవాడై తిరిగి జన్మించినవాడై క్రైస్తవుడైయుంటాడని ప్రతి సువార్తికుడు ఏకీభవిస్తాడు. అలాటి ఏర్పాటును ఎవడు సందేహించడు; బైబిలులో యివ్వబడిన అమరికతో అది పరిపూర్ణంగా ఏకీభవిస్తుంటుంది. నేటి మనుష్యులు వేరే మార్గాలను చూపుతారు గాని దేవుని నమూనా సరియని మాత్రం వారు ఒప్పుకుంటారు. తెలియని కొల పరిమాణంలో నీవు, నేను మన ఆత్మలను పెట్టుకోగలమా? నిత్యత్వం కొరకు, ప్రశ్నలేని కొల పరిమాణాన్ని ఉపయోగించడం యుక్తమౌతుంది సుమీ!

అప్పుడు, సంఘంలో ప్రవేశించడానికి చట్టమేది? మొదటిగా, యేసు క్రీస్తును గూర్చిన సువార్త ప్రకటింపబడాలి. అప్పుడు సువార్తను ప్రసంగించేవాడు మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందవలసిందిగా జనులకు తెలియజేశాడు. పేతురుచే ప్రకటింపబడిన దేవుని వాక్యాన్ని అంగీకరించినవారు బాప్తిస్మం పొందినట్టున్నూ, ఆ దినం యించుమించు 3,000 మంది వారితో చేర్చబడినట్టున్నూ రికార్డు తెలుపుతోంది. నీవు, నేను అలాగే జరిగించి నట్లయితే ఏమి జరుగుతుంది? అప్పుడు మనం రక్షింపబడినట్టు మనము ఎరుగనట్టయితే, దాన్ని మనం యింకా ఎలా తెలిసికోగలం? దేవునియొక్క ప్రమాణమైన మాదిరిని అనుసరించడంవలన ఆయన కృప మనకు గ్యారంటీ యివ్వలేక పోయినట్లయితే, మనం యింకా దేనిని అనుసరించగలం?

అపొస్తలుల కార్యగ్రంథంలో, ఆదర్శ సంఘంలోని సభ్యత్వం కొరకైన షరత్తులు తెలియ జేయబడ్డాయి. ప్రభువైన యేసు యొక్క మరణం, సమాధి, పునరుత్థానం, ఆరోహణం అనే వాస్తవాలు వివరించబడ్డాయి. ప్రాముఖ్యమైన ఈ గొప్ప వాస్తవాలు నమ్మిన తదుపరి (అపొ. 2:36), పాపులు యింకను రక్షింపబడకయే ఉన్నారు; వారు యింకా సంఘంలో ప్రవేశించ లేదు. కేవలం క్రీస్తునందు విశ్వాసముంచడం మాత్రమేగాక, మారుమనస్సును, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మం పొందడం అనేది మాదిరి స్థానిక సంఘానికి అవసరమైన షరత్తులుగా పరిశుద్ధాత్మ తెలియజేశాడు. నీవు ఆరాధించే స్థానిక సంఘం ఈలాటి నమూనానే

అనుసరించినట్లయితే, ఆ సంఘంలో సభ్యత్వానికి ఆలాటి షరత్తులే ఉంటాయి.

ఉదాహరణకు, మాదిరి సంఘంలో శిశువులు సభ్యులు కారు, ఎందుకంటే ప్రతి సభ్యుడు వాక్యాన్ని అంగీకరించాలి గనుక (అపొ. 2:41). ఒకని పక్షంగా ఓటువేస్తే అతడు సభ్యుడయ్యే అవసరత మాదిరి సంఘంలో లేదు; అతడు వాక్యాన్ని అంగీకరించ వలసిందిగా మాత్రమే చెప్పబడింది (అది మనం గ్రంథంలో చదువుతాం).

అంతకు మించి, మాదిరి సంఘం ఆరంభమైనప్పుడు ఒకడు సంఘ సభ్యుడు కాకుండానే రక్షింపబడవచ్చును అనే ఆలోచనకు తావేలేదు. దానికి భిన్నంగా, ఒకడు రక్షింపబడేవరకు అతడు సంఘంలో లేడు, అయితే అతడు ఎప్పుడు రక్షింపబడ్డాడో, అప్పుడే ప్రభువు అతన్ని సంఘంలో చేర్చుతూ వచ్చాడు (అపొ. 2:47).

## ఒకే విశ్వాస నియమం కొరకైన దేవుని నమూనా

మాదిరి సంఘం యొక్క విశ్వాస నియమము "అపొస్తలుల బోధయే" (అపొ. 2:42). మోషే యొక్క గాని, సొలొమోను యొక్క గాని, దావీదు యొక్క గాని, బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క గాని బోధచేత తాము బంధింపబడియుండలేదని ఆదర్శ సంఘ సభ్యులు గ్రహించియుంటారని దాని భావం. మీ సంఘము జోసఫ్ స్మిత్, మేరీ బేకర్ ఎడ్డీ, ఎలెన్ జి వైట్, జాన్ వెస్లీ, మార్టిన్ లూథర్, అలెగ్జాండర్ కాంబెల్, చర్చ్ కౌన్సిల్స్, పోపు, లేక చర్చ్ ఫాదర్స్ యొక్క సిద్ధాంతంచే కట్టబడినదైయుంటే, ఆదర్శమైన సంఘము ఎరుగని దానిచే అది బంధింపబడియున్నదని అర్థం. "దానిని అపొస్తలులు బోధించారా?" అనే ఒకే ప్రమాణం ద్వారా మాదిరి సంఘ సభ్యులు "సత్య స్వరూపమైన ఆత్మ యేదో, భ్రమపరచు ఆత్మ యేదో" (1 యోహాను 4:6) గ్రహించగలుగుతారు.

## సహవాసం కొరకు దేవుని నమూనా

మాదిరి స్థానిక సంఘంలో సహవాసము యొక్క ఔన్నత్యము, నిష్కపటమైన పాలుపంపులు ఉంటాయి. అత్యవసర సమయాల్లో, సభ్యులు తమకు కలిగిన ఆస్తులను అమ్మి సంఘానికి యిచ్చారు (అపొ. 2:44, 45). సాధారణమైన సమయాల్లో, తమ సొంత కుటుంబాలను సంరక్షించుకొనడానికిగాను, సరిపోయినంత తాము ఉంచుకొన్నారు (1 తిమోతి 5:8, 16). ఈ రెండు పరిస్థితులలోను, సహోదర ప్రేమపై ఆధారపడిన నిష్కాపట్యముంది (1 పేతురు 1:22), క్రీస్తు ప్రేమచేత అలా ఉద్దేశం కలిగింపబడింది (2 కొరింథీ. 8:8).

## ప్రభుర్రాతి భోజనం కొరకు దేవుని నమూనా

మాదిరి సంఘంలోని సభ్యులు వారంలో మొదటి దినాన కూడివచ్చింది (అది మంచిదే అయినా, సండే స్కూలుకు కాదు), (అది మంచిదే అయినా) ప్రసంగం వినటానికి కాదు, కాని జ్ఞాపకార్థమైన చిహ్నాముల్లో పాలుపొందడానికి (అపొ. 20:7). నీవు ఆరాధించే

సంఘం ప్రతి ఆదివారం ప్రభురాత్రి భోజనాన్ని తీసికొంటుందా? అపొస్తలుల బోధను అనుసరించిన మాదిరి సంఘంనుండి అది మార్పు చేసినదంటే, నీవు ఆ సంఘంనుండి వెలుపలికి రావాలి.

## సంఘంలోని ఆరాధనకు దేవుని నమూనా

మాదిరి సంఘంలో, జనులు రక్షింపబడిన తరువాత, ఏమి చేశారు? వారు ఎలా ఆరాధించారు? ఆది క్రైస్తవులు ఎలా ఆరాధించారో మనం ఊహించనవసరం లేదు, ఎందుకంటే – అంగీకారయోగ్యమైన ఆరాధనను బైబిలు చూపింది. "వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి" అని అపొ. 2:42 తెలుపుతుంది.

ఆ జనులు ఆత్మచే ప్రేరేపింపబడిన బోధను అనుసరించుతూ జీవించారు. వారిది ఒక ప్రత్యేకింపబడిన మతశాఖ యొక్క భావన కాదు, ఏదోయొక మానవ విశ్వాస ప్రమాణానికి సంబంధించిన పుస్తకాన్ని అనుసరించడం అంతకంటే కాదు. అపొస్తలుల బోధ సత్యమైనది, మరియు అది దేవుడు కోరుకున్నంత విశాలమైనది.

మత ప్రపంచంలో, అపొస్తలుల బోధ తప్ప మరి ఏదీ సత్యము కానేరదు (మత్తయి 10:14, 15, 40; 15:13 చూడు). అనేక సంఘాలు ప్రస్తుతపు సంఘటనలకు తమ్మును తాము అప్పగించుకొనడంలో కొనసాగుతున్నాయి; వారి కాపరులు రాజకీయ పరమైన పరిస్థితులమీద ఉపన్యాసమిస్తున్నారు. జనాదరణగల మతశాఖలు అపొస్తలుల బోధను తృణీకరించడం మాత్రమేగాక, క్రైస్తవులని చెప్పుకునే అనేకులు బైబిలు చదవడం మానివేశారు. అనేకమంది ఆదివారపు స్కూలు, వారపు పాఠాలతో తృప్తిపొందగోరతారు. అపొస్తలుల బోధను పఠించడంలో కొనసాగక పోయినట్లయితే, ఏది నిజమో తెలిసికొనడానికి వేరే మార్గం లేదు.

ఆది సంఘ సభ్యులు అపొస్తలుల బోధను అనుసరించడంలో – సహవాసమందు వారు కొనసాగారు వారు ఒకరితో నొకరు పాలుపొందారు, ఒకరికొకరు అవయవములై యున్నారు. ఆ విధంగా, సహవాసమందు, తమకు కలిగినవి వారు స్వేచ్ఛగా యిచ్చారు. వారేదో వినోదపు విందులకు తమ్మును తాము అప్పగించుకొనేవారుగాని, లేక సంఘ వ్యాపారపు పన్నాగాల్లో పాలుపొందేవారో గాక; దానికి బదులుగా, తమ హృదయపూర్వకంగా వారు సమర్పించారు.

అపొస్తలుల బోధ ఆది క్రైస్తవులను రొట్టె విరుచుటలో అంటే, ప్రభురాత్రి భోజనం చేయడంలో కొనసాగించేలా నడిపించింది. తమయందు అపొస్తలుల బోధ నాటబడక పోయినట్లయితే, రొట్టె విరుచుటలో వారు కొనసాగవలెనని వారు ఎరిగి ఉండేవారు కారు. నేడు అనేకమంది జనులు క్రమంలేకుండ, ఎప్పుడో అనుకూలమైనప్పుడు చేస్తున్నారు. పూర్వమైతే, దేవునిచే అంగీకరింపబడిన మాదిరి సంఘం రొట్టె విరుచుటలో ఎడతెగక యుండేది. హెబ్రీ. 10:25, 1 కొరింథీ. 16:2, మరియు అపొ. 20:7లనుండి–వారంలో ప్రతి మొదటి దినాన రొట్టె విరుచుటకు క్రమంగా సంఘం కూడేలా అపొస్తలుల బోధ

నడిపించిందని మనం నేర్చుకుంటాం. అదే ఉపదేశం క్రింద, అదే ఉపదేశకులనుండి నేర్చుకున్న యెరూషలేము సంఘము వారంలో మొదటి దినమున రొట్టె విరిచి, పాత్రలోనిది త్రాగారు. దేవుడు అంగీకరించిన ప్రమాణమేమంటే, సంఘం ప్రతి వారం ప్రభురాత్రి భోజనం చేయాలి అనేదే. మనకు మార్గదర్శిగా ఏర్పరచబడిన ఆ నమూనానుండి మనం తక్కువ కాకుండ నేడు చూచుకోవాలి.

దేవుని నమూనా సంఘంలో ప్రార్థనలు అనేవి ఆరాధనలో మరో అంశమైయున్నాయి; తమ విన్నపాలు బలంగా పని చేస్తాయని నమ్మిన సహోదరులు అలాగే ప్రార్థన చేయడానికి తమ్మును తాము అప్పగించుకొన్నారు. ప్రీచర్స్, క్రిష్టియన్స్ అనబడే అనేకులు నేడు ప్రార్థనలయందు నమ్మిక ఉంచరు; ఈ విశ్వాసాన్ని నడిపించడంలో తమ ప్రార్థనలు ఎలా పనిచేస్తాయో వారు చూడలేరు. ప్రార్థనయొక్క విలువ అనే చర్చలో యిక్కడ మనం దిగబోవడం లేదు. అయినా, భూమిమీద స్థాపింపబడిన తొలి సంఘంలో, దైవ ప్రేరేపితులైన మనుష్యులచే బోధింపబడిన సభ్యులు ప్రార్థించుటయందు ఎడతెగక ఉన్నారు. మన యెదుట ఉంచబడిన ఆ మాదిరికి తగ్గకుండ ఉండేలా జాగ్రత్తపడదాం.

తమ హృదయాలలో గానం చేస్తూ, కీర్తనలతోను, సంగీతములతోను, ఆత్మసంబంధమైన పాటలతోను ఒకనికొకడు బోధించుకోవలసిందిగా అపొస్తలులు ఆది క్రైస్తవులకు ఉపదేశించారు. వారు ఒక స్థానిక సంఘానికి ఏమి బోధించారో, ప్రతి స్థానిక సంఘానికి అదే బోధించారు. ఆ విధంగా, స్తుతి గీతాలు పాడడం, జిహ్వాఫలం సమర్పించడం మన ఆరాధనలో భాగమైయుంటుంది.

## దేవుని నమూనా యొక్క యితర గుణగణాలు

ప్రార్థనయందు నొక్కిపలికినట్టు, మాదిరి సంఘము దేవుని నడిపింపుపై ఆధారపడియుంది (అపొ. 2:42; 4:24; 12:12). మాదిరి సంఘంలో, వారు ఒకే మనస్సుతో, ఒకే స్వరముతో దేవుని మహిమపరచునట్లు ఏక హృదయము, బంధింపబడిన ఐక్యత సభ్యులనందరిని ఒకే సంఘంగా చేశాయి (అపొ. 4:32; రోమా 15:6). ఒకవేళ నీవు ఏ సంఘంలో ఆరాధిస్తున్నావో, అది చీలికల్లో ఒకటైయున్నట్టయితే, సంఘాలలో ఒక సంఘమై; మత శాఖల్లో ఒక మత శాఖయైయున్నట్టయితే, లేదా, "అదృశ్యమైన సంఘంలో" దృశ్యమైన ఒక కొమ్మయైయున్నట్టు పిలువబడేదైయుంటే, అది మాదిరి సంఘం కాదు.

మాదిరి సంఘంలో, క్రమశిక్షణ ఉంది. అయోగ్యులైన సభ్యులు సహవాసమునుండి తొలిగించబడ్డారు (అపొ. 5:1-11; 1 కొరింథీ. 5:13 చూడు). మాదిరి సంఘంలో సువార్తను గూర్చిన తీవ్రత కూడా ఉంది. నమ్మకమైన సువార్తికుడు మాత్రమే కాదు, ప్రతి సభ్యుడును (అపొ. 8:4) – తాను రక్షింపబడ్డానని ఆనందించడం మాత్రమే గాక, యితరులు కూడా రక్షింపబడాలని కోరుకున్నారు. దినచర్యలో (అపొ. 5:28, 42), ఆది క్రైస్తవులు ప్రభువైన యేసును గూర్చి బోధింప మానక, తమ బోధతో "యెరూషలేమును నింపారు." పైగా, మాదిరి సంఘంలో నిజమైన ఆనందం ఉంది. "దేవుని స్తుతించుచు, ప్రజలందరివలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి" (అపొ. 2:46).

## ముగింపు

మతశాఖలన్నిటినుండి తెగతెంపులు చేసికొని, దేవుని అంగీకారం పొందిన మాదిరి సంఘంతో నిన్ను నీవు పోల్చుకొంటూ, దాని వైపుకు మరలుము. దైవికమైన నమూనా వైపుకు మనమందరం తిరిగినట్లయితే, మత సంబంధమైన విషయంలో ఎంతటి ఆశ్చర్యమైన ఐక్యత ఉండబోతుందో! ఒకే గృహంలో మనమందరం ఆరాధించడానికి యిష్టపడి, అందరం ప్రభురాత్రి భోజనాన్ని కలిసి చేస్తాం. అంగీకరింపబడిన ఒకే మాదిరి గజం బద్ద, ముప్పైయారు అంగుళాల పొడవుది ఉన్నట్టే, అంగీకరింపబడిన మాదిరి సంఘం ఒక్కటే ఉంది. ఒకే ప్రమాణపు కొలబద్దను ప్రజలు వెంటాడినప్పుడు, వెవ్వేరైన కొలతలను ఎన్నుకోవలసిన అవసరం ఉండదు; అలాగే, ప్రమాణంగల సంఘాన్ని వారు వెంటాడినప్పుడు, వేర్వేరు సంఘాలను వారు ఎన్నుకోనవసరం లేదు!

## హెచ్చు తగ్గులు లేని ప్రమాణం

దేశంలో ప్రాచీన కాలపు జెనరల్‌ను గూర్చి బి.ఎల్. డౌహిట్ చెప్పాడు. ఒక రోజు గవర్నమెంట్ ఇన్‌స్పెక్టర్ ఆ స్టోరుకు వచ్చి అంగీకరింపబడిన దానికి ఒక అంగుళం తక్కువగా ఉన్న గజం బద్దను తన చెక్కింగ్‌లో కనుగొన్నాడట, "ఒక అంగుళం అనేది చాలచిన్న విషయం" అని ఆ స్టోర్ కీపర్ అంటే అది అతనికి ఏ మేలు చేయదు. "నాకంటే ముందు మా నాయన ఈ గజం బద్దను ఉపయోగించాడు, మా నాయనకు సరిపోయింది, నాకు సరిపోదా?" అన్నంత మాత్రాన ఆ స్టోర్ కీపర్‌కు ఏ మేలూ జరుగదు. "మీ నాయన నిస్సందేహంగా మంచి వ్యక్తియైనా, అతడు అపార్థం చేసికొన్నాడు; తాను తప్పు అన్న విషయం అతడు ఎరిగియుండకపోవచ్చు; అయితే నీకు తెలుసు. తప్పుడు గజం బద్దను ఉపయోగించుతునే నీవు యథార్థవంతుడవుగా ఉండలేవు" అని ఆ ఇన్‌స్పెక్టర్ అని ఉంటాడు.

మతసంబంధమైన విషయంలో, ఆ పల్లెటూరి వ్యాపారస్తుడు అన్నట్టే అనే జనులు ఉన్నారు. వాయిద్య సంగీతం విషయంలోగాని, యింకా యితర క్రొత్తదనపు మార్పుల విషయంలోగాని, "అవి చాలా చిన్న విషయాలు, వాటిని గూర్చి పట్టించుకోవద్దు" అని వారంటారు. అది చిన్న విషయమో పెద్ద విషయమో నిర్ణయించడానికి మనమెవరం? ఒక అంగుళం చిన్న విషయమని స్టోర్‌కీపర్ అనుకున్నా, దాన్ని నిర్ణయించేవాడు ప్రభుత్వపు అధికారి. అదే విధంగా, సంఘ ఆరాధనలో కొన్ని సంగతులను మనం అల్పమైనవిగా ఎంచినా, ఏది ప్రాముఖ్యమయ్యిందో నిర్ణయించడానికి అది మన స్థలం కాదు. బైబిల్లో యివ్వబడిన దేవుని నమూనా (మోడల్) మాత్రమే మన ప్రమాణమైయుంటుంది; మన సొంత ప్రమాణాలను పాతిపెట్టి, దైవప్రేరేపితమైన దాన్ని మనం అనుసరించాలి.

నైతిక సూత్రాలను అనుసరించే ప్రజలు, మత శాఖలను వదులుకోవలసిందిగా వారిని సంధించినప్పుడు, "మా తల్లి, మా తండ్రి మంచివారు. వారు ఈ మత శాఖలో సభ్యులుగా ఉండేవారు, వారేమి చేశారో దానినే నేను వెంబడిస్తానని" కొన్ని సార్లు అంటారు. ఆ స్టోర్ కీపర్ తన తండ్రి ఉపయోగించిన 35 అంగుళాల గజం బద్దనే వాడ వెంటాడతానంటే, కొనేవారిని మోసగించుతున్నందుకు చెరసాలలోనికి వెళ్లవలసివస్తుంది. ఒకని తండ్రి లేక తల్లి ఏమి జరిగించారో అనే దానిమీద మత సంబంధమైన సత్యాన్ని నిర్ణయించడానికి వీలులేదు. సత్యాన్ని ఎరగడానికి ఒకే ఒక మార్గం ఉంది–అది బైబిలు వద్దకు తిరిగి వెళ్లడమే.